నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం
8 ఏప్రిల్
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



# అమరావతికి కేంద్రం
# రూ.4285 కోట్లు రిలీజ్..!

**అమరావతి రాజధాని పందులు ప్రారంభించే సమయంలో కేంద్ర ప్రభుత్వం కూటమి సర్కార్కు గుడ్ న్యూస్ చెప్పింది. రూ.4,285 కోట్ల నిధులు విడుదల చేసినట్లు సమాచారం. దీంతో రాజధాని ప్రాంతంలో హర్షం వ్యక్తమవుతోంది. రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు, ఏడి బి, వివిధ సంస్థల నుంచి రూ 15 వేల కోట్లు ఇప్పటికే రుణం తీసుకుంది. టెండర్లు పిలిచింది. కాంట్రాక్టర్లను ఓకే చేసి గడువులోగా వారికి కేటాయించిన నిర్మాణ పనులు పూర్తి కావాలని ఆదేశాలు జారీ చేసింది. అనుకున్నదే తడువుగా నిధులు రావడంతో అమరావతిలో అభివృద్ధి పనులు పరుగులు పెట్టనున్నాయని పలువురు భావిస్తున్నారు.**

**- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- **ఇక రాజధాని పనులు చక చకా మొదలు**
- **కూటమి సర్కారుకు కేంద్రం గుడ్ న్యూస్**

రాజధానులు మొదలుపెట్టేందుకు సిద్ధమవుతున్న చంద్రబాబు సర్కార్ కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. అమరావతి రాజధాని నిర్మాణం కోసం గతంలో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ సహా వివిధ సంస్థల నుంచి తీసుకునే రూ.15 వేల కోట్ల రుణాలకు గ్యారంటీ ఇచ్చిన కేంద్రం.. ఇందులో భాగంగా ఇవాళ తొలి విడతగా నిధులు విడుదల చేసింది. దీంతో అమరావతి పనుల పునఃప్రారంభానికి ప్రధాని వస్తున్న వేళ ఏపీ ప్రభుత్వానికి ఊరట దక్కింది. ఏపీలో అమరావతి రాజధాని అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం తొలి విడత నిధులు విడుదల చేసింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వానికి రూ.4,285 కోట్ల నిధులు విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ప్రపంచ బ్యాంకు నుండి మొదటి విడతగా 205 మిలియన్ డాలర్లను అందుకున్న తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు రూ.4285 కోట్ల నిధుల్ని విడుదల చేసింది. అమరావతి రాజధాని నగరంలో ఫేజ్1 అభివృద్ధి కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు కలిసి 1600 మిలియన్ డాలర్లు (రూ.13,600 కోట్లు) నిధులిచ్చేందుకు గతంలోనే అంగీకరించాయి. ఇందులో ఒక్కో బ్యాంక్ 800 మిలియన్ డాలర్ల మేర నిధులు సమకూర్చడానికి అంగీకరించాయి. అయితే అమరావతి తొలి దశ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 15,000 కోట్ల రూపాయలను కేటాయించగా.. మరో రూ.1,400 కోట్లను తమ నిధుల నుంచి కేంద్రం కేటాయిస్తోంది. ప్రపంచ బ్యాంకు అందించిన వివరాల ప్రకారం అమరావతి రాజధాని ప్రాజెక్ట్ ఈ ఏడాది జనవరి 22న అమల్లోకి వచ్చింది. ఇందులో భాగంగా తొలి విడతగా 205 మిలియన్ డాలర్ల నిధుల్ని గత నెలలో విడుదల చేశారు. దీంతో కేంద్రం కూడా ఇందులో నుంచి అమరావతి రాజధానికి ఈ నిధులు విడుదల చేసింది. దీంతో అమరావతిలో నిర్మాణాల పునఃప్రారంభానికి ఊతం లభించబోతోంది.



# ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవ తేజ ఆదేశం**

**గుంటూరు జిల్లా మేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి పిటీషన్లు నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని, ఎలాంటి సందర్భంలో కూడా బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకూడదని ఇన్చార్జ్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇన్చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, డిఆర్ఓ షేక్. ఖాజావలి , స్టెఫ్ సిఇఓ ఆర్. చంద్రముని, ఆర్డిఓ శ్రీనివాస రావు ప్రజల నుండి 235 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో ఇన్‌చార్జి కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటీషన్లను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను ఇన్చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ సమీక్షించి సూచనలు చేసారు. తమ సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందించేందుకు వచ్చిన దివ్యాంగుల వద్దకు స్వయంగా ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ చేరుకొని వారి వినతి పత్రాన్ని స్వీకరించి పరిశీలించారు. జిల్లా పరిధిలోని అంశాలను పరిష్కరిస్తామని, రాష్ట్ర స్థాయిలో పరిష్కరించే సమస్యలపై ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ జ్యోతిబసు, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు శంకర్, ప్రసాద్, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్, డిఎం & హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ వికలాంగుల సంక్షేమ శాఖ ఏ.డి సువార్త , డి ఎస్ ఓ కోమలి పద్మ, ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ విజయ్ ప్రకాశ్ , తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చికెన్ కొండెక్కింది..!

**పెరిగిన ధరలు - కోడిని చూడగలం.. కానీ కోయలేం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కోడిని చూడగలం కానీ కోయలేము.. తినలేము అన్నట్లుగా పరిస్థితులు నెలకొన్నాయి. చికెన్ ధరలు అమాంతం పెరగడమే ఇందుకు కారణమవుతోంది. జనవరి నెలలో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి ప్రచారంతో చికెన్ తినడానికి జనం విముఖత కనబరిచారు. ఆ సమయాన చికెన్ కేజీ ధర రూ.140 నుంచి రూ.160 పలకగా.. ఫిబ్రవరిలో కోళ్ల పరిశ్రమ నిర్వాహకులు మేళాలు నిర్వహిస్తే అక్కడకు పెద్దసంఖ్యలో జనం హాజరైనా కొనుగోలు మాత్రం ముందు రాలేదు. ఇక మార్చిలో రంజాన్ మాసం ప్రారంభమయ్యాక చికెన్ అమ్మకాలు కొద్దికొద్దిగా పెరగడం మొదలైంది. ఆ నెలంతా స్కిన్‌లెస్ చికెన్ కేజీ ధర రూ.220 నుంచి రూ.240 వరకు పలకగా.. ఈనెలలో మాత్రం రూ.280 నుంచి రూ. 300 వరకు పలుకుతుండడం గమనార్హం. దీంతో బర్డ్ ఫ్లూ భయం పోయినా ధర మాత్రం బెంబేలెత్తిస్తోంది.

**కొందరే పెంచడంతో...**

బర్డ్‌ఫ్లూకు తోడు రకరకాల కారణాలతో జనవరి, ఫిబ్రవరి నెలల్లో చికెన్ ధరలు అమాంతం పడిపోయాయి. దీంతో అమ్మకాలు లేక పౌల్ట్రీ ఫారాల నిర్వాహకులు కోళ్లు పెంచేందుకు వెనుకడుగు వేశారు. ఫలితంగా కొన్ని హెచరిస్ కంపెనీల నిర్వాహకులు మాత్రమే కోళ్లు పెంచారు. ఇప్పుడు తినడానికి

**మిగతా 3వ పేజీలో**



## డిప్యూటీ కలెక్టర్ల యూనియన్ డైరీ ఆవిష్కరణ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల యూనియన్ రూపొందించిన 2025 సంవత్సరం డైరీని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, డిఆర్ఓ షేక్. ఖాజావలి , స్టెఫ్ సిఇఓ ఆర్. చంద్రముని, ఆర్డిఓ శ్రీనివాస రావు, జెడ్పి సిఇఓ జ్యోతిబసు , వికలాంగుల సంక్షేమ శాఖ ఏ.డి సువార్త, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు శంకర్, ప్రసాద్, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్, డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మి, డిఎస్ఓ కోమలి పద్మ, ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ విజయ్ ప్రకాశ్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అసభ్యకర పోస్టులు పెట్టినవారిపై కేసు నమోదు:

**సీఐ సుబ్బానాయుడు వెల్లడి**



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట వైసీపీకి చెందిన ముగ్గురు వ్యక్తులపై రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. సోమవారం రూరల్ సీఐ బి. సుబ్బానాయుడు తెలిపిన వివరాల మేరకు.. మానుకొండ శ్రీకాంత్ రెడ్డి, దొడ్డా రాకేశ్ గాంధీ, కందుల శ్రీకాంత్లు సోషల్ మీడియాలో టీడీపీ నాయకులపై అసభ్యకర పోస్టులు పెట్టినందుకు కేసు నమోదు చేశామన్నారు. వీరిపై గొట్టిపాడుకి చెందిన మంద శివ కోటేశ్వరావు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## బాలల హక్కులను పరిరక్షించాలి

**రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి**



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్:** నరసరావుపేట రూరల్ లింగంగుంట్ల రాజుపాలెం వాటర్ ట్యాంకు దగ్గర ఎంపీపీ స్కూల్ నందు 32 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు నాణ్యమైన విద్యను నాణ్యమైన ఆహారంను అందిస్తున్న తరుణంలో బాలల భద్రత ప్రశ్నార్థకంగా తయారైందని రైల్వే ట్రాక్ ప్రక్కన ఇరవై అడుగుల దూరంలో టాయిలెట్స్ పక్కన సేఫ్టీ వాలు లేనందువల్ల ప్రమాదం పొంచి ఉన్నట్లు గుర్తించారు దీనిపై స్పందించిన కమిషన్ జిల్లా విద్యాశాఖ అధికారికి 15 రోజుల్లో సేఫ్టీ వాళ్ళు నిర్మించాలని పిల్లల రక్షణకు భద్రతకు తత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం అంగన్వాడి సెంటర్లను తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్నటువంటి టి హెచ్ ఆర్ టేక్ హెూమ్ రేషన్ సక్రమంగా అందుతుందా లేదా అని తల్లులను అడిగి తెలుసుకున్నారు. గర్భవతులకు బాలింతలకు టి హెచ్ ఆర్ సంజీవని కిడ్స్ అందించారు. పి పి వన్ పిపి2 పిల్లలు రైన్స్ పిల్లల్లో సృజనాత్మక పెంచే విధంగా ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. టెన్త్ క్లాస్ కంప్లీట్ అయిన పిల్లలందరూ కూడా కేజీబీవీ గురుకులంలో ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ కుందేలాగా చర్యలు తీసుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు ఆదేశించారు.బాల్యవివాహాలను నిర్మూలించాలని దానిలో భాగంగా ఏ ఒక్కరు కూడా బడి బయట పిల్లలు ఉండకూడదని ఆర్ టి ఈ యాక్ట్ ప్రకారం బడిలోనే ఉండాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా బాలల హక్కులను పరీక్షించే విధంగా స్కూల్లో అడ్మిషన్లు తీసుకునేలాగా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. అలానే బాలల సంరక్షణ విభాగం జీవో ఎంఎస్ వన్ ప్రకారం జిల్లాలో ప్రతి గ్రామంలో బాలల సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు బాలల స్నేహపూరిత ఆంధ్ర ప్రదేశ్ ను నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉమామహేశ్వరి, డిసిపిఓ, డి శౌరి, డిసిపిఓ, రేవతి, సూపర్వైజర్ పార్వతి ప్రధానోపాధ్యాయుడు మూర్తి,, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చదలవాడ





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మున్సిపల్ గెస్ట్ హౌస్ నందు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని నరసరావుపేట పట్టణ పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు సబ్బులు నూనె వంటి వస్తువులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అందించారు రెడ్ క్రాస్ సొసైటీ వారి సేవలను అభినందించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారికే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'





**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారానికే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' పనిచేస్తుందని అడ్మిన్ ఎస్పీ జె.ఇ. సంతోష్ అన్నారు. సోమవారం పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్మిన్ ఎస్పి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 88 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని అడ్మిన్ ఎస్పీ సూచించారు. అచ్చంపేట మండలం కోనూరు గ్రామానికి చెందిన గుదేటి శ్యాముసన్ పని మీద గుంటూరుకు వెళ్లి వచ్చే సమయంలో క్రోసూరు అమరావతి బస్సు వెళ్లిపోవడం వలన తాడికొండ బస్సు ఎక్కి తాడికొండ అడ్డరోడ్ లో దిగినట్లు ఆ సమయంలో అమరావతికి వెళ్లే టాటా మ్యాజిక్ ఆటో ఎక్కి అమరావతిలో దిగగా అతని జేబులో ఉన్న 10,500/-రూపాయలు ఆటో డ్రైవర్ దొంగలించినట్లు కావున తనకు న్యాయం చేయవలసిందిగా అడ్మిన్ ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. కారంపూడి మండలం రామాపురం తండా కు చెందిన రమావత్ చంద్రశేఖర్ నాయక్ తన ఇంటి వద్ద కార్ పార్కింగ్ చేసినట్లు, మరుసటి రోజు వచ్చి చూడగా కారు కనబడకుండా పోయినట్లు అంతట ఫిర్యాదు విచారించుకొనగా కారు కొన్న సమయంలో విజయవాడ కు చెందిన అట్లూరి సాయి కృష్ణ షూరిటీ సంతకం పెట్టి తన కారు రెండవ తాళం అతని దగ్గర పెట్టుకున్నట్లు, అతనిని అడగగా కొంచెం పని ఉండి నేను చెప్పకుండా నీ కారు తీసుకుని వెళ్లాను అని చెప్పగా కారు తీసుకుని రమ్మని ఫిర్యాది గత నాలుగు నెలల నుండి అడుగుతున్నప్పటికీని పొంతనలేని సమాధానం చెబుతూ ఇబ్బందికి గురి చేస్తున్నట్లు కావున ఫిర్యాదు తగిన న్యాయం

**పల్నాడు జిల్లా అడ్మిన్ ఎస్పీ జె వి. సంతోష్**

కొరకు అడ్మిన్ ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.

నరసరావుపేట పాతూరు కి చెందిన ముక్తవరపు పిచ్చయ్య కు చెందిన మనవడు అయిన ముక్తవరపు గణేష్ మరియు ఫిర్యాదు కోడలు అయిన ముక్తవరపు జయలక్ష్మి అనువారు ఆస్తి వ్రాయమని ప్రతిరోజు గణేష్ మందు తాగి వచ్చి అసభ్య పదజాలంతో తిడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు కావున ఫిర్యాదు తగిన న్యాయం కొరకు అడ్మిన్ ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వటం జరిగింది.

అచ్చంపేట గ్రామానికి చెందిన

వలేరు హనుమ కు విజయవాడ నందు ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లేస్మెంట్స్ నడుపుతున్న నాగరాజు మరియు అతని దగ్గర పని చేసే లతా అనేవారు ఉద్యోగం ఇప్పిస్తామని మాయ మాటలు చెప్పి అక్షరాల 2,50,000/- రూపాయలు తీసుకొని మోసం చేసినట్లు డబ్బులు అడుగుతున్నప్పటికీ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తునందు గాను తనకు న్యాయం చేయవలసిందిగా అడ్మిన్ ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.

దాచేపల్లి మండలం నడికుడి శివారు మన్సూర్ షా పేట గ్రామానికి చెందిన ఉడతా రమ్య కు హైదరాబాదు దోమలగూడ కు చెందిన విజయ్ కిరణ్ తేజ తో వివాహం జరిపించినట్లు, అయితే తన భర్త అయిన విజయ్ కిరణ్ తేజ కు అనారోగ్యం కారణంగా సంసారం చేయనట్లు, ఆ విషయాలు దాచిపెట్టి ఫిర్యాదు అత్తమామలు డబ్బు కోసం వివాహం చేసి మోసం చేసినందుకు గాను సదరు విషయమై అడ్మిన్ ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.

నరసరావుపేట రామిరెడ్డి పేటకు చెందిన ఈ వెంకటేశ్వర రెడ్డి మరియు ఆరుగురు హైదరాబాదుకు చెందిన వీ.నాగేశ్వర్, మేనేజింగ్ డైరెక్టర్ గుంటూరు కు చెందిన రవి ఏజెంట్, ఆన్లైన్ నెట్వర్క్ వ్యాపారం నిర్వహించి సుమారు 60 లక్షల రూపాయలు పెట్టుబడిలో పెట్టించి మోసం చేసినారని, కనుక ప్రజలను మభ్యపెట్టి అధిక లాభాలు వస్తాయంటూ పెట్టుబడులు పెట్టించి మోసాలకు పాల్పడుతున్న వి.నాగేశ్వర్(హైదరాబాద్) మరియు గుంటూరు కు చెందిన పూల రవి కుమార్ ల మీద చట్టపరంగా చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయవలసిందిగా అడ్మిన్ ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడమైనది.

సత్తెనపల్లి పట్టణమునకు చెందిన నందం భూలక్ష్మి అను ఆమె సత్తెనపల్లి కు చెందిన లంకా శ్రీనివాసరావు మరియు అతని భార్య అయిన లంక రాజేశ్వరికి 14,00,000/- రూపాయల డబ్బులు ఇచ్చినట్లు ఇప్పుడు ఆ డబ్బులు ఫిర్యాదు కి అవసరమై లంకా శ్రీనివాసరావు మరియు లంకా రాజేశ్వరి ని అడగగా డబ్బులు అడిగితే చంపుతాము, మేము ఏదైనా చేస్తాం అంటూ బెదిరిస్తూ ఫిర్యాదిని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు కావున ఫిర్యాదు తగిన న్యాయం చేయవలసిందిగా శ్రీ అడ్మిన్ ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. దాచేపల్లి కు చెందిన కొప్పుల ఉపేంద్ర మరియు దాచేపల్లి మండలం కేసానుపల్లి గ్రామానికి చెందిన షేక్ హసన్ వలి అను వారికి చేపూరి పూర్ణచంద్రరావు అను అతను పరిచయమై తను నడికుడి స్ బి ఐ బ్రాంచ్ నందు గోల్డ్ అప్రేచర్ గా పని చేస్తున్నట్లు నమ్మ పలికి బ్యాంకులో బంగారం వేలం పాటకు వచ్చిందని తక్కువ రేటుకు బంగారం ఇప్పిస్తానని ఫిర్యాదుదారులైన ఉపేంద్ర మరియు హసన్ వల్లి వద్ద నాలుగు లక్షల రూపాయలు(ఒక్కొక్కరి వద్ద 2 లక్షల రూపాయలు) తీసుకున్నట్లు బంగారం గురించి అడిగితే వాయిదాలు వేస్తూ రాగా అనుమానం వచ్చి అతని గురించి విచారించగా గతంలో నరసరావు పేట లో చీటీలు వేసి ప్రజలను మోసం చేసినట్లు, నడికుడి స్ బి ఐ బ్యాంకు నందు ఉద్యోగం మానివేసినట్లు తెలిసి మోసం చేసిన పూర్ణచందర్రావు ను చట్టపరంగా చర్యలు తీసుకొని తగిన న్యాయం చేయవలసిందిగా అడ్మిన్ ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.

# పోషక ఆహారాలపై ప్రజలకు అవగాహన

**ఈపూరు మేజర్ న్యూస్ :** చిన్నారుల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాలు నిర్వహిస్తున్నాయి. చిన్నారులలో ఎదుగుదల లోపాలు లేకుండా పలు పథకాలు అందిస్తున్నాయి. పోషక ఆహారాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోషణ పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నాయి. పక్షోత్సవాలను మంగళవారం నుండి ఈనెల 22వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ బి అరుణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు ప్రభుత్వం పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. మొదటి 1000 రోజుల సంరక్షణ,పోషణ ట్రాకర్ యాప్‌లో స్వయంగా




ఆరోగ్య పరిస్థితి తనిఖీ గురించి లబ్ధిదారులకు అవగాహన, లోప పోషణ పిల్లల ను సాధారణ స్థితికి తీసుకురావడానికి ఆరోగ్య పరీక్షలు, పోషకాహారం, సమాజ మద్ధతు ను పాటించేలా చర్యలు, ఊబకాయం తగ్గించుటకు ఆరోగ్య కరమ్మైన ఆహారపు అలవాట్లు గురించి తెలియజేయడం జరుగుతుం దన్నారు. ప్రతి అంగన్వాడి, పంచాయతీ, మండల స్థాయి కార్యక్రమాలు సంబంధించిన లైన్ డిపార్టుమెంటుల సమన్వ యంతో, నాయకుల మద్ధతుతో నిర్వహిం చబడటం జరుగు తుందన్నారు.

# తైక్వాండో పోటీల్లో ఎన్ఎస్ఎస్ కళాశాల విద్యార్థిని ప్రతిభ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** తెనాలి నందలి శ్రీ లక్ష్మీనరసింహ సోమయాజి వైశ్య వ్యాయామ ఇండోర్ స్టేడియం నందు జరిగిన 5వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాడేట్ అండ్ టైక్వాండో ఛాంపియన్షిప్ & ఆంధ్రప్రదేశ్ కప్ -2025 లో స్థానిక స్. స్. &. ఎన్. కళాశాల నర్సింగ్ కోర్స్ రెండవ సంవత్సరం విద్యార్థిని కుమారి వి. తులసీ తన్మయ్ 49 కిలోల లోపు విభాగములో పాల్గొని ప్రధమస్థానం తో పాటు బంగారుపతకం సాధించటమే కాక ఆగష్టు 2025న డిల్లీలో జరగబోవు జాతీయ క్యాడేట్ అండ్ జూనియర్స్ టైక్వాండో ఛాంపియన్షిప్ కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ముప్పల సుబ్రహ్మణ్య సుధీర్ ఒక ప్రకటనలో తెలిపినారు రాష్ట్రస్థాయిలో



బంగారుపతకం సాధించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికై 2025 ఆగష్టు నెలలో ఢిల్లీలో జరుగబోవు 5వ జాతీయస్థాయి టైక్వాండో ఛాంపియన్షిప్లో పాల్గొనబోవుచున్న మా కళాశాల నర్సింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కుమారి వి. తులసీ తన్మయ్ ని కళాశాల పాలకవర్గ అధ్యక్షులు శ్రీ కపిలవాయి విజయ్ కుమారు , సెక్రటరీ & కరెస్పాండెంట్ మరియు మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీ నాగసరపు సుబ్బరాయ గుప్తా , ఉపాధ్యక్షులు పెనుగొండ వెంకటేశ్వ రావు, జాయింటు సెక్రటరీ ఊటుకూరి వెంకట అప్పారావు, పాలకవర్గ సభ్యులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. పానుగంటి శ్రీనివాస సాయి, నర్సింగ్ ఇంచార్జ్ ఎ.వి.ఎన్.గుప్తా, కళాశాల వ్యాయమ అధ్యాపకులు డాక్టర్. యక్కల. మధుసూధనరావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియూ విద్యార్థినీ విద్యార్థులు తమ అభినందనలు తెలిపినారు.

# క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కరించాలి

**పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ బాబు**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** సోమవారం స్థానిక చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి పుల్లారావు గార్డెన్స్ లో నియోజిక వర్గ స్థాయి స్థానిక శాసన సభ్యులు శ్రీ.పత్తిపాటి పుల్లారావు, మరియు పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవారాయులుతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఎక్కువ శాతం సుమారుగా 80 శాతం రెవిన్యూ సంబందిత సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరించే విధంగా మండల స్థాయి అధికారులు పనిచేయాలన్నారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో సుమారుగా 300 పిర్యాదులు అందాయని తెలిపారు. ప్రతి





దరఖాస్తును ఆన్ లైన్ లో అప్ లోడ చయాడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయులు మాట్లాడుతూ ప్రతి నియోజిక వర్గంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం ద్వారా సుదూర ప్రాంతాల వారి శ్రమను తగ్గించడానికి నియోజిక వర్గా వారీగా ఈ కార్యక్రమం నిర్వహించడం జారుగుతున్న దన్నారు. స్థానిక శాసన సభ్యులు శ్రీ.పత్తి పాటి పుల్లా రావు మాట్లాడుతూ సమస్యలు పునారావృతం కాకుండా నియోజిక వర్గ స్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకో వడం జరిగిందన్నారు. చేయ గలిగిన పనులు సత్వరమే చేయాలన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా అధికారులు, స్థానిక రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదరులు పాస్టర్లు సంయమనం పాటించాలి

**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్ :** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై రాష్ట్ర ప్రభుత్వం విస్పక్షపాతంగా దర్యాప్తు చేస్తుందని, క్రైస్తవ సోదరులు పాస్టర్లు ఎంతో సం యమనం పాటించాలని ఏఈఎల్సి సొసైటీ స్టీరింగ్ కమిటీ కన్వీనర్ ఫాదర్ రెవరెండ్ ఇసుక పాటి శ్యాం కుమార్ తెలిపారు. పగడాల ప్రవీణ్ మృతి పై కొందరు పాస్టర్లు ,రాజకీయ నాయకులు, క్రైస్తవ సంఘాలు, నాయకులు తెలిసి తెలియని విషయాలను వివిధ రకాల ప్రసార మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ క్రైస్తవ సంఘాలకు ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపడం సరికాదన్నారు. పోలీసు దర్యాప్తు పూర్తయ్యే వరకు విశ్లేషణలు ఆపాలని ఆయన కోరారు. క్రైస్తవ మతంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారి పూర్తి వివరాలను సేకరించి ఆధారాలతో త్వరలోనే మంత్రి లోకేష్ ను, హెూం మంత్రి అనితలను కలిసి వినత పత్రం సమర్పిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని కూడా కలిసి ప్రవీణ్ మృతిపై నిజ నిర్ధారణ కమిటీ వేయాలని కోరుతామని శ్యామ్ కుమార్ ఇసుకపాటి పేర్కొన్నారు.



## "మీ కోసం"లో ప్రజల నుంచి 152 అర్జీలు స్వీకరించాం

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** చిలకలూరి పేటలో నియోజక వర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన నేపథ్యంలో నరసరావుపేటలోని స్థానిక కలెక్టరేట్లో ప్రత్యేక కలెక్టర్ గాయత్రి దేవి, డిప్యూటీ కలెక్టర్ కుముదిని, కలెక్టరేట్ ఏవో లీలా సంజీవ కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 152 అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరి ష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## ముందస్తు ఆస్తి పన్ను చెల్లించండి.. చెల్లింపు పై రాయితీ పొందండి..

**మున్సిపల్ కమిషనర్ పి.శ్రీధర్**



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మున్సిపాలిటీ పరిధిలో 2025 - 2026 ఆర్థిక సంవత్సరానికి మొత్తం ఆస్తి పన్నును ఈ నెలాఖరులోపు చెల్లించిన వారికి మొత్తం పన్నుపై ఐదు శాతం రాయితీ యిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పట్టణ మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తి పన్ను దారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపిందనీ 2025 - 2026 ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆస్తి పన్నును ఏప్రిల్ నెల 30 నాటికి చెల్లించిన వారికి ఆస్తి పనులు అయిదు శాతం రాయితీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జీవో 247 జారీ చేసిందన్నారు. 2025 - 2026 డిమాండ్ ను మున్సిపల్ శాఖ అప్లైన్ అప్లోడ్ చేసినందున ఈనెల 7 నుంచి అయిదు శాతం రాయితీని వినియోగించుకోవచ్చు అన్నారు. ఆస్తి పన్ను, ఖాళీ స్థల పన్ను దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందవలనని కోరారు. సెలవు దినములలోనూ ఆస్తి పన్నులు చెల్లించుకోబడును.

# చికెన్ కొండెక్కింది..!

(మొదటి పేజీ తరువాయి)

జనం ఆసక్తి చూపిస్తున్నా.. కోళ్ల లభ్యత లేకపోవడంతో ధర పెరుగుతోంది. లైవ్ కోడి కేజీ ధర రూ.150 నుంచి రూ.160 పడుతున్నందున తాము ధర పెంచి అమ్మకం తప్పడం లేదని సెంటర్ల నిర్వాహకులు చెబుతున్నారు.

**మటన్ రూ.వెయ్యి..**

రెండు నెలల క్రితం బర్డ్ ఫ్లూ సోకుతుందనే ప్రచారంతో జనం చికెన్ తినకుండా మటన్, చేపల వైపు దృష్టి సారించారు. తద్వారా డిమాండ్ పెరగడంతో రూ.900వరకు ఉన్న మటన్ కేజీ ధర రూ.వెయ్యికి పెంచారు. అలాగే, తెల్ల చేపలు(లైవ్) కూడా కేజీ రూ.200 ధర పలికాయి. ఇప్పుడు చికెన్ ధర కూడా రూ.300 మార్క్‌కు చేరుతుండడంతో అది తినలేక.. మటన్ కొనలేక మాంసం ప్రియుల్లో ఆవేదన వ్యక్తవుతోంది. కాగా, కోళ్ల లభ్యత పెరిగాక మరో చికెన్ ధర తగ్గే అవకాశముందని సెంటర్ల నిర్వాహకుల ద్వారా తెలిసింది.

## పుష్పాలంకరణ ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం రామిరెడ్డి పాలెం గ్రామంలోని వరికూటి శ్రీనివాసరెడ్డి కుమార్తె వరికూటి షర్మిల రెడ్డి పుష్పాలంకరణ ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొన్న ఆ చిన్నారిని ఆశీర్వాదించినా నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . అయన వెంట పచ్చవ రవీంద్ర బాబు , పడాల చక్ర రెడ్డి , బీరం భాస్కర్ రెడ్డి, పడాల హనీమి రెడ్డి మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా భర్త నుండి నాకు న్యాయం చేయండి

## దాసరి నాగలీల



**గుంటూరు మేజర్ న్యూస్:**

తనను, తన నాలుగేళ్ల పాపను రోడ్డుపాలు చేయడంతో పాటు తన భర్తే తనపై దాడికి పాల్పడి తనను చిత్రహింసలకు గురిచేస్తున్నారని అతని పైన, అతని బంధువులపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దాసరి నాగలీల అనే యువతి గుంటూరు జిల్లా ఎస్పీను ఆశ్రయించింది. ఈ మేరకు సోమవారం జరిగిన ఎస్పి గ్రీవెన్స్ కార్యక్రమంలో సదరు యువతి ఫిర్యాదు చేసింది.

వివరాలలోకి వెళితే తన భర్త దాసరి గోపయ్య తనను ప్రేమ పేరుతో నమ్మించి పెళ్లి చేసుకొన్నాడని.,ఆ తరువాత తనకు తెలియకుండా మరొక యువతిని వివాహం చేసుకొన్నాడని తెలిపింది. జరిగిన విషయాన్ని పోలీసు వారికి చెప్పగా తనను కాపురానికి తీసుకువెళ్లాడని, కానీ ఇప్పుడు తనను, నాలుగేళ్ల తమ పాపను నడిరోడ్డున వదిలివేశాడని వాపోయింది. న్యాయం అడిగిన తనపై అతని తల్లి, రెండవ భార్య, అతని బంధువులు కలసి దాడికి పాల్పడి తనను చిత్రహింసలకు గురిచేశారని ఆమె వెల్లడించింది. మాల మహానాడు రాష్ట్ర నాయకులు సొంగా వెంకటరమణ మాట్లాడుతూ న్యాయం కోసం తన పక్షాన, తన పాప పక్షాన నిలబడమని తమను బాధితురాలు ఆశ్రయించడం జరిగిందని, బాధితురాలికి న్యాయం జరిగేవరకూ తాము అండగా నిలబడతామని తెలిపారు.

# అన్నక్యాంటీన్లలో పుష్టికరమైన ఆహారం

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

అన్నక్యాంటీన్లలో ప్రతి రోజు నిర్దేశిత సమయంలో ఆహారం అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయ పాత్ర సిబ్బందికి స్పష్టం చేశారు. సోమవారం అమరావతి రోడ్ లోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశిత సమయాన్ని అన్న క్యాంటీన్లలో పాటించాలన్నారు. ప్రతి రోజు వచ్చే ప్రజల సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ పెంచుకోవాలని, ఏ ఒక్కరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదన్నారు. క్యాంటీన్ కు వచ్చే ప్రజలు తమ అభిప్రాయాలను క్యాంటీన్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చని పేర్కొన్నారు.

# వార్డ్ సచివాలయం కేంద్రంగా పారిశుధ్య పనులు జరగాలి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వార్డ్ సచివాలయం కేంద్రంగా పారిశుధ్య పనులు జరగాలని, శానిటేషన్ కార్యదర్శి సచివాలయం పరిధిలో నూరు శాతం పారిశుధ్య పనులకు భాద్యత వహించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ ఏటి అగ్రహారం, నల్లకుంట, ఎన్జీఓ కాలనీ, నగరాలు, గోరంట్ల తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్, మాట్లాడుతూ నగరంలోని నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయడం ద్వారా ప్రధాన ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ లేకుండా చేయవచ్చని, అందుకు పిన్ పాయింట్ గా పారిశుధ్య పనులు జరిగేందుకు సచివాలయం పరిధిలో కార్మికుల హాజరు, పనితీరు, పారిశుధ్యం పూర్తిగా శానిటేషన్ కార్యదర్శే భాద్యత వహించాలన్నారు. కమర్షియల్ ప్రాంతాల్లో రాత్రిపూట శానిటేషన్ పనులు చెప్పడానికి చర్యలు తీసుకుంటున్నామని, అదనపు కార్మికులను, వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. ప్రధానంగా శివారు ప్రాంతాలపై దృష్టి సారించాలన్నారు. డ్రైన్లు శుభ్రం చేయడం లేదని ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, ఇన్స్పెక్టర్లు, ఎస్ఎస్ లు మధ్యాహ్నం సమయంలో కార్మికులు డ్రైన్లు శుభ్రం చేసేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నోడల్ అధికారులు కూడా ప్రతి రోజు పారిశుధ్య పనులను పర్యవేక్షణ చేసి, లోపాలు ఉన్న ప్రాంతాల్లో నివేదిక



ఇవ్వాలన్నారు. ఏటి అగ్రహారం 0 లైన్ లో రైల్వే ట్రాక్ వెంబడి చెత్త కుప్పలు వేస్తున్నారని, వాటిని తొలగించడంతో పాటు చుట్టు పక్కల వారు వేయకుండా అవగాహన కల్గించాలని శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. ఎన్జీఓ కాలనీలో త్రాగునీటి సరఫరాపై అందిన ఫిర్యాదుని డిఈఈ నేరుగా పరిశీలించి, పరిష్కారం చేయాలన్నారు. కమర్షియల్ సంస్థలు వ్యర్ధాలను రోడ్ల మీద వేయకుండా నోటీసులు ఇవ్వాలని, పునరావృతం అయితే భారీ అపరాధ రుసుం విధించాలన్నారు. తొలుత జిఎంసి ప్రధాన కార్యాలయంలో డివిజన్ల వారీగా అదనపు కార్మికులు, వాహనాలను కేటాయింపుని పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో బయాలజిస్ట్ రామారావు, డిఈఈ రమేష్ బాబు, ఏసిపి వెంకటేశ్వరరావు, ఎస్ఎస్ రాజేష్, టిపిఎస్ లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పోరాటాలకు సిద్ధం కండి : సిపిఐ

**నరసరావుపేట మేజర్ న్యూస్:**

ఈరోజు దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో 16వరోజు ప్రచార ఆందోళన కార్యక్రమాలు భాగం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మరియు ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు వారు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల విడనాడాలని ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజా వ్యతిరేక విధానాల్ని పాల్పడుతుందని అదేవిధంగా కార్పొరేట్ శక్తులకి నరేంద్ర మోడీ ఊడిగం చేస్తూ రాయితీలు కల్పిస్తూ సామాన్య సామాన్య మధ్యతరగతి ప్రజల పైన పెనుబారాలుమోపుతూ విద్య వైద్యం పేదలకు అందుబాటులో లేకుండా చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయం సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని యావన్మంది ప్రజలు రైతులు కార్మికులు సిపిఐ చేసే పోరాటాల్లో భాగస్వామ్యులై ప్రజా కంటకుల పైన పోరాటం నిర్వహించాలని వారు అన్నారు కార్యక్రమంలో సిపిఐ నరసరావుపేట పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ సిపిఐ సీనియర్ నాయకులునాయకులు ఉప్పలపాటి రంగయ్య మధు పి హుస్సేన్ మన్యం ఆంజనేయులు మోహన్చిన్న సైదా రమేషుతదితరులు పాల్గొన్నారు.




# భారత రాజ్యాంగం గొప్ప సంపద

## - లిబరేషన్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్



**పెదకాకాని,మేజర్ న్యూస్ :-**

ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన భారత రాజ్యాంగం మనకు గొప్ప సంపదని లిబరేషన్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ అన్నారు. 75 సంవత్సరాల భారత రాజ్యాంగం అమలు, సవాళ్లపై చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వి సి కె, ఏఐఎం నాయకులు కేఏ.రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 150 కోట్ల ప్రజల గొప్ప సంపద మనకు అందించారన్నారు. కార్యక్రమంలో వీసికె పార్టీ అధ్యక్షులు ఎన్ జె. విద్యాసాగర్, ఏబీఎన్ పార్టీ అధ్యక్షులు పంతగాని రమేష్, ఏఐఎం గుంటూరు, నెల్లూరు, చిత్తూరు జోనల్ ఇన్చార్జి మధిర శేషయ్య,యమ్. స్టైవెన్, ఒంగోలు లిబరేషన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సాయిప్రియ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

## చేనేత చీరను కొనుగోలు చేసి తన అభిమానాన్ని చాటుకున్న మంత్రి లోకేష్.

**మంగళగిరి మేజర్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య ఆధ్వర్యంలో మంగళగిరి తెనాలి రోడ్డు, బాప్టిస్ట్ చర్చి వద్ద జొన్నాదుల శ్రీనివాసరావు, జొన్నాదుల సాయికుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన సాయిప్రియ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా షోరూమ్ వద్దకు చేరుకున్న మంత్రి లోకేష్ కు కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య రిబ్బన్ కట్ చేసి షోరూమ్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలో పాల్గొన్నారు. అనంతరం నందం అబద్దయ్య మనవడు జొన్నాదుల సాయికుమార్ దంపతులను ఆశీర్వదించారు. షోరూమ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని తొలిగా మంగళగిరి చేనేత చీరను కొనుగోలు చేసి చేనేతల పట్ల తన అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. షోరూమ్ మొత్తం కలియతిరిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానికీదేవి తదితరులు పాల్గొన్నారు.



# మంగళగిరిని దేశంలోనే నెం.1 నియోజకవర్గంగా తయారు చేస్తా!

**ఇచ్చిన ప్రతిమాట నిలబెట్టుకున్నాకే మళ్లీ ప్రజలముందుకు**

**అయిదేళ్లపాటు సేవలతో మంగళగిరి ప్రజల మనసు గెలిచా**

**రూపాయి అవినీతి లేకుండా పేదలకు వెయ్యికోట్ల ఆస్తి పంపిణీ**

**మనఇల్లు - మన లోకేష్ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్**





మంగళగిరి, మేజర్ న్యూస్ : మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటా, భారతదేశంలో నెం.1 నియోజకవర్గంగా మంగళగిరిని చేసే బాధ్యత నేను తీసుకుంటానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మనఇల్లు %-% మనలోకేష్ కార్యక్రమంలో భాగంగా 3వరోజు యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో తాడేపల్లి మండలం కొలనుకొండకు చెందిన 231మందికి, పద్మశాలి బజార్ కి చెందిన 127మంది పేదలకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో తొలిసారి ఎన్నికల్లో మీ ముందు నిలబెడ్డా, నియోజకవర్గంపై పెద్దగా అవగాహన లేదు, మీ సమస్యలు తెలుసుకోలేకపోవడం, కేవలం ఎన్నికలకు 21రోజుల ముందు రావడంతో 5300 ఓట్ల తేడాతో ఓడిపోయా. ఓడినరోజు కొంచెం బాధ పడ్డా. రెండోరోజు నుంచి నాలో కసి పెరిగింది, మంగళగిరి ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించుకున్నాను. అయిదేళ్లపాటు సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహించా. సొంతగా 26సంక్షేమ కార్యక్రమాలను అమలుచేశా.

**సేవా కార్యక్రమాలతో మంగళగిరి ప్రజల మనసు గెలిచా.**

ఎన్టీఆర్ సంజీవని పేరిట తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల మొబైల్ క్లినిక్ లు ఏర్పాటుచేశా. గ్రామాల్లో పేదల పెళ్లిళ్లకు గౌరవంగా బట్టలు పెట్టడం, ఉచితంగా ట్యాంకర్లతో తాగునీరు, పిల్లలు క్రికెట్ ఆడుకునేందుకు ప్లేగ్రౌండ్స్ ఏర్పాటుచేశాం, మంగళగిరి ప్రీమియర్ లీగ్ నిర్వహించాం. మహిళలు సొంతకాళ్లతో నిలబడాలని శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు అందజేశాం. 2024లో రెండోసారి మీ ముందుకు వచ్చా. గెలిస్తే ఎంత చేస్తానో ఆలోచించాలని, 53వేల ఓట్లతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరాను. ఎన్నికలకు ముందు సర్వేలో కుప్పం కంటే వెనుకబడి ఉన్నాం. ఆ తర్వాత ప్రజల్లో స్పందన చూశాక కుప్పం కంటే ఎక్కువ వస్తుందని చంద్రబాబుగారికి చెప్పాను. ఎవరూ ఊహించని విధంగా 91వేల మెజారిటీతో గెలిపించి శాసనసభకు పంపించారు. మంగళగిరిలో ఓడితే ఇబ్బంది అవుతుందని, 2స్థానాల్లో పోటీచేయమని కొందరు సన్నిహితులు చెప్పారు. 5సంవత్సరాలు కష్టపడి మంగళగిరి ప్రజల మనసులను గెలుచుకున్నా, మంగళగిరి ప్రజల మధ్యే ఉంటానని చెప్పాను.



**రచ్చబండలో ఇచ్చిన హామీ మేరకే పేదలకు పట్టాలు**

ఎన్నికలకు ముందు రచ్చబండ కార్యక్రమానికి వచ్చినపుడు ఎక్కడ నివసించే వారికి అక్కడే రెగ్యులరైజ్ చేయమని స్థానికులు నాకు విజ్ఞప్తిచేశారు. వారికి ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు 3వేలమందికి పట్టాలు అందజేస్తున్నాం.

రెండోవిడతలో రైల్వే, ఎండోమెంట్ భూముల్లో నివసించేవారికి ఏడాది లోగా అందజేస్తాం. జటిలమైన అటవీ భూములు, ట్యాంక్ బండ్ లపై నివసించేవారికి 3వవిడతలో 3ఏళ్లలో తప్పనిసరిగా శాశ్వత పట్టాలు అందజేస్తా. ఎపి చరిత్రలో ఎక్కడా లేనివిధంగా మంగళగిరి కోసం జిఓ తెస్తే అది అందరికీ ఉపయోగపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా రెగ్యులరైజేషన్ కోసం 7వేలమంది దరఖాస్తుచేయగా, అందులో 4వేలమంది మంగళగిరి ప్రజలు ఉన్నారు. ఈరోజు 3వేలమందికి పట్టాలు ఇస్తున్నాం. పట్టాలు పొందిన లబ్ధిదారులు వాటిని రిజిస్టర్ చేసుకోవచ్చు, కుటుంబ అవసరాల కోసం పట్టాలు అమ్ముకునే హక్కు కూడా కల్పిస్తున్నాం. 5రోజుల్లో వెయ్యికోట్ల విలువైన భూములను ఉచితంగా అందిన్నాం. పేదల పట్టాల అంశాన్ని 2వ కేబినెట్ లో అప్రూవల్ తెచ్చాను.

**పారదర్శకంగా రూ.వెయ్యికోట్ల ఆస్తి పంపిణీ**

రచ్చబండలో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నా. మంగళగిరి ప్రజల చిరకాల కోరిక అయిన వందపడకల ఆసుపత్రికి ఈనెల 13వతేదీన శంకుస్థాపన చేస్తాం. ఈ హాస్పటల్ నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తిచేసే బాధ్యత ఎపిఎస్ఎంఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుది. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో పోలీస్ స్టేషన్లు, పార్కులు, చెరువులు, చేనేత కార్మికులకు క్లస్టర్, స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నాం. వచ్చే ఎన్నికల్లో మళ్లీ మీ వద్దకు వచ్చేటప్పుడు ఇచ్చిన ప్రతిమాట నిలబెట్టుకున్న తర్వాతే మీ ముందుకు వస్తా, అదే నా లక్ష్యం. నియోజకవర్గ ప్రజలంతా ఒక్కసారి ఆలోచించండి. మీ ఇల్లు కొలతలు తీసుకోవడానికి వచ్చినపుడు జనసేన, టిడిపి, బిజెపి నాయకులు ఎవరివద్దా ఒక్క కప్పు కాఫీ తాగలేదు. స్వచ్ఛందంగా మీకు సేవచేయడానికి వచ్చారు. ఒక్కరూపాయి అవినీతిలేకుండా వెయ్యికోట్ల ఆస్తి పేదలకు అందించాం, అది ఎన్ డిఎ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి లోకేష్ చెప్పారు.

---

## ఈ వారం చిలకలూరిపేటలో

# ప్రజా గ్రీవెన్స్



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్ వేదికగా జరిగిన ఈ ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో.జిల్లా అధికారులతో పాటు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు , చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరవడం జరిగింది. చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటు ఇతర నియోజకవర్గాల నుండి కూడా ప్రజలు తరలివచ్చి అధికారులకు తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఇలా అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకునేలా అధికారులు నిర్ణయిస్తున్నారు.

# జంక్ ఫుడ్స్ వద్దు...ఆరోగ్యకర ప్రత్యామ్నాయాలే ముద్దు..

నూజెండ్ల మేజర్ న్యూస్:- మండలంలోని పెద్దవరం గ్రామ పాఠశాలలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని డాక్టర్ కోటు ధరించి మన అలవాట్లే మన ఆరోగ్యం మీద ప్రభావం చూపుతాయి అని తెలియజేస్తూ పాటించవలసిన మంచి అలవాట్లను విద్యార్థులకు వివరించింది. మరికొందరు జంక్ ఫుడ్ తినవద్దు, మన పరిసరాల పరిశుభ్రత లోనే మన ఆరోగ్యం దాగి ఉంది, మన ఆరోగ్యం మన చేతుల పరిశుభ్రత పైనే ఆధారపడి ఉంది అంటూ ప్లకార్డులు ప్రదర్శించి వాటి గురించి వివరించారు. టాయిలెట్స్ పరిశుభ్రత యొక్క ప్రాధాన్యతను వివరించారు. పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటామని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఏడాది "హెల్దీ బిగినింగ్స్, హోప్ ఫుల్ ఫ్యూచర్స్" అనే థీమ్ ను ఎన్నుకున్నారని అన్నారు. "మీరు మీ భవిష్యత్తును మార్చలేరు. కానీ, మీ అలవాట్లను మార్చుకోగలరు. మీ అలవాట్లు మీ భవిష్యత్తును మారుస్తాయి"




అన్న అబ్దుల్ కలాం గారి మాటలు గుర్తు చేస్తూ చిన్ననాటి నుండి మంచి అలవాట్లతో ముందుకు సాగుతూ మంచి ఆరోగ్యంతో భవిష్యత్తులో మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థులను కోరారు.

## బొడ్డు వెంకటేశ్వరరావును జ్యుడీషియల్ కస్టడీ

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:**

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నటువంటి సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి గ్రామ అంగన్వాడీ టీచర్ స్వర్ణలత సెల్ఫీ వీడియో తనను ఆ గ్రామం టిడిపి నాయకుడు బొడ్డు వెంకటేశ్వర్లు అసభ్యంగా దూషిస్తున్నాడని పెట్టిన వీడియోకి స్పందనగా సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్లో సి ర్. నెంబర్. 36/2025 యు/స్ 75(2), 78(2), 79, 351(2) బి న్ స్ ( 354 -ఏ, 354-డి, 509, 506 ఐపీసీ ) అండ్ స్ ఇ సి. 3(1)(w)(ii), 3(2)(Va%) ఆఫ్ స్ సీ /స్ టి 'స్ (పి ఒ ఏ) ఆమెండమెంట్ యాక్ట్ - 2015. ప్రకారం కేసు నమోదు చేసి నిందితుడు బొడ్డు వెంకటేశ్వరరావును 06.04.2025 సాయంత్రం 4:00 గంటలకు అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపించడం అయినది.



## లిమిటెడ్ గార్డియన్ షిప్ సర్టిఫికెట్ల జారీ చేసిన జేసీ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో దివ్యాంగుల యొక్క ఆస్తిపాస్తుల నిర్వహణ, ఫ్యామిలీ పెన్షన్ మొదలైనవి పర్యవేక్షించేందుకు వీలుగా మందపాటి ఉదయ సాగర్ కొత్తపల్లి రవిబాబు లను సంరక్షకులుగా నియమిస్తూ జారీ చేసిన లిమిటెడ్ గార్డియన్షిప్ సర్టిఫికేట్లను ఇన్ చార్జ్ జిల్లా కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ అందించారు. 2016 విభిన్న ప్రతిభావంతుల చట్టం ననుసరించి విభిన్న ప్రతిభావంతుల సాధికారితకు సూత్రాలను 2023 లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్దేశించడం జరిగింది. ఈ చట్ట పరిధిలో ఈ లిమిటెడ్ గార్డియన్షిప్ సర్టిఫికేట్ దివ్యాంగుల యొక్క ఆస్తిపాస్తుల నిర్వహణ , ఫ్యామిలీ పెన్షన్ మొదలైనవి పర్యవేక్షించుటకు సంరక్షకులను నియమించడం జరుగుతుందని ఇన్ చార్జ్ జిల్లా కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ ఈ సందర్భంగా తెలిపారు. ఈ విధమైన లిమిటెడ్ / లీగల్ గార్డియన్షిప్ సర్టిఫికేట్ కొరకు సంరక్షకుల విషయమై విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ గుంటూరు వారిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సర్టిఫికేట్ యొక్క వ్యాలిడిటీ ఒక ఏడాది పాటు వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, డిఆర్ఓ షేక్. ఖాజావలి, స్టెప్ సిఇఓ ఆర్. చంద్రముని, ఆర్డిఓ శ్రీనివాస రావు, జెడ్పి సిఇఓ జ్యోతిబసు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏ.డి సువార్త, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు శంకర్, ప్రసాద్, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్, డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ, డి ఎస్ ఓ కోమలి పద్మ, ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ విజయ్ ప్రకాశ్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదభరితంగా విద్యుత్ తీగలు.. పట్టించుకోని అధికారులు

**తెనాలి, మేజర్ న్యూస్ :** విద్యుత్ తీగలు ప్రమాదంగా మారాయి. విద్యుత్ కార్యాలయానికి కూతవేటు దూరంలో విద్యుత్ స్తంభం నుండి తీగలు వేలాడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని జయప్రకాశ్ నగర్ లోని మాజీ మంత్రి అన్నాబత్తుని సత్యనారాయణ సమాధివద్ద రోడ్డుపక్కనే విద్యుత్ తీగ గత కొద్ది రోజులుగా వ్రేలాడుతున్నది. ఆ ప్రక్కనే క్రికెట్, వాలీబాల్ అడ్డుకోవడానికి యువకులు వస్తుంటారు. రోడ్డుపక్కన వాహనాలు సైతం పార్కింగ్ చేస్తుంటారు. ఎప్పుడు ఏమీ ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సమీపంలోని సెక్షన్ డి 3 విద్యుత్ కార్యాలయం ఉంది. రాత్రివేళలో ఈ మార్గంలో వాకింగ్ కు మహిళలు, వృద్ధులు వస్తుంటారని ప్రమాదం సంభవించక మునుపే సంబంధింత అధికారులు మరమత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## చెరువులోకి దూసుకు వెళ్లిన కారు -తప్పిన ప్రాణాపాయం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం వద్ద సోమవారం రాత్రి చెరువులోకి ఓ కారు దూసుకువెళ్లింది. యర్రబాలెం నుంచి కృష్ణాయ పాలెం వైపు వెళుతుండగా ప్రమాదవశాత్తూ కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకు వెళ్లింది. దీంతో కారు నీటిలో సగభాగానికి పైగా మునిగిపోయింది. కారు నడుపుతున్న యువకుడు చాకచక్యంగా కారు పై భాగంలోని సన్ రూఫ్ తెరిచి కారు పైకి చేరుకుని కాపాడాలంటూ కేకలు వేశాడు. గమనించిన అటుగా వెళుతున్న స్థానికులు చెరువులోకి దిగి యువకుడిని ఒడ్డుకు చేర్చి అనంతరం చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కారు నీటిపై తేలియాడుతూ ఉండటంతో అటుగా వెళుతున్న వాహనదారులు తమ వాహనాలను ఆపి మరీ ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.



**చెరువుకు రక్షణ తాత్కాలికమేనా?**

గత రెండేళ్ల క్రితం ఓ కారు అదుపుతప్పి యర్రబాలెం చెరువులోకి దూసుకువెళ్లిన ఘటనలో నలుగురు యువకులు మృతి చెందారు. ఏడాది క్రితం మంగళగిరికి చెందిన పోస్టల్ శాఖ ఉద్యోగి ఒకరు ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెరువులోకి దూసుకు పోవడంతో నీట మునిగి మృతి చెందాడు. దీంతో స్పందించిన అధికార యంత్రాంగం చెరువు రక్షణా చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఏపీ సచివాలయం రోడ్డు వెంబడి ఐరన్ రైలింగ్ ఏర్పాటు చేసింది. అయితే ఇనుప రైలింగ్ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో తరచూ చిన్న చిన్న ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా సోమవారం చెరువులోకి కారు దూసుకుపోవడంతో స్థానిక ప్రజలు, ఆ మార్గంలో పయనించే వాహనదారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కారు నడుపుతున్న ఓ యువకుడు ప్రాణాలతో బయటపడటంతో సరిపోయిందని, అదే కారులో ఎవరైనా కుటుంబ సభ్యులు ఉంటే పరిస్థితి ఏమిటో తలచుకుంటేనే భయమేస్తుందని వాపోయారు. ఏపీ సచివాలయానికి వెళ్లే పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర అధికారులు ఇదే మార్గంలో ప్రయాణిస్తుంటారని, కావున ఇప్పటికైనా చెరువుకు శాశ్వత రక్షణా చర్యలు చేపట్టాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి – సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి – సెల్ : 9030880455
జి.హిరన్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి – జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ – సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ – సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు – సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9381968453
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ – సెల్ : 9392231959
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ – సెల్ : 80191 99991
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ – సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ – సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ – సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు – సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ – సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ – సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ – సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ – సెల్ : 9849134987
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ – సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ – సెల్ : 9989124898
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ – సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ – సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ – సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ – సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ – సెల్ : 8309237441
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ – సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ – సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ – సెల్ : 7075942600
తెల్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.